వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611, 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 224 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఫిబ్రవరి 2025 | వెల : రూ 10/-



## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

- పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం
- 17కు విచారణ వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్,

– మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పాతబస్తీలో మెట్రో విస్తరణ వల్ల పురాతన కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను -మిగతా 3 లో



## ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

- ఐటి రంగంలో ఊపందుకున్న ఉద్యోగాలు
- 32వ హైసియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

రాష్ట్రంలో మౌలిక సదుపాయాలకు లోటు లేదని, గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ నగరాన్ని తీర్చుదిద్దుతామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఐటీ రంగంలో ఉద్యోగ నియామకాలు హైదరాబాద్‌లో -మిగతా 3 లో

## లోపాలున్నాయి

# సరిచేయండి



### సీఎం రేవంత్ తో మందకృష్ణ భేటీ

- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై ఇద్దరి మధ్య చర్చ
- జస్టిస్ షమీర్ అక్తర్ కమిషన్ నివేదికపై అభ్యంతరాలు
- ఆ లోపాలను సవరించాలని మంద కృష్ణ సూచన
- అధికారులతో చర్చిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్
- వర్గీకరణ ద్వారా అందరికీ న్యాయం చేస్తామని భరోసా

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు -మిగతా 3 లో



## కులగణనలో పాల్గొని వారు బీసీలపై ప్రేమనా..?

- ముందు కులగణనలో పాల్గొనండి
- బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా..
- బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పత్రాలను పంపిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, ప్రజా స్వేచ్ఛ

బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా -మిగతా 3 లో



## రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

హైదరాబాద్,

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దయింది. మంగళవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ వచ్చి.. ఆ తర్వాత వరంగల్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తొలుత తెలిపాయి. -మిగతా 3 లో




## అన్ని కేసులను సుప్రీం నిర్వహించలేం

- స్థానిక కోర్టులను ఆశ్రయించాలని సుప్రీం సూచన

న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ

దేశంలోని వివిధ రాష్ట్రాలు- వివిధ ప్రాంతాల్లోని మూకదాడులు, హింసాత్మక కేసుల విచారణను ఢిల్లీ నుండి నిర్వహించలేమని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. విద్వేషపూరిత నేరాలు, మత హింసను నిరోధించడానికి న్యాయబద్ధంగా దర్యాప్తు చేయాలన్న సుప్రీంకోర్టు 2018 తీర్పులో ఇచ్చిన ఆదేశాలను -మిగతా 3 లో

## జేఈఈ మెయిన్ ఫలితాలు విడుదల




న్యూఢిల్లీ,

దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ మెయిన్ ఫలితాలు వచ్చేశాయి. సోమవారం మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ -మిగతా 3 లో



## రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం

- మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు

సిద్దిపేట, ప్రజా స్వేచ్ఛ


:రైతుల కోసం ఎంతటి పోరాటాలు చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ -మిగతా 3 లో

## సంపద సృష్టించి పేదలకు

# పంచాలన్నదే లక్ష్యం

### సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం

- అందరూ కష్టించి ముందుకు సాగడం మన కర్తవ్యం
- అధికారులతో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ






అమరావతి, ప్రజా స్వేచ్ఛ

సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. తను, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎన్‌డిఎ లక్ష్యం ఇదేనని అన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. 'గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. -మిగతా 3 లో

# 16 నుంచి 19 వరకు పెద్దగట్టు జాతర


## 65వ జాతీయ రహదారిలో వెళ్లే వాహనాల దారి మళ్లింపు



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ
సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం పెద్దగట్టు జాతర ఈనెల 16 నుంచి 19 వరకు జరగనుంది. యాదవుల కులదైవం పెద్దగట్టు లింగమంతులస్వామి ఇక్కడ పూజలందుకోనున్నాడు. జాతరకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జాతర ఏర్పాట్ల కోసం ఇటీవల రూ.5 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు వస్తుంటారు. ఈ ఏడాది 10-15 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారని అంచనా. జాతర నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై ప్రయాణించేవారికి ట్రాఫిక్ అలర్ట్ జారీ చేశారు. 65వ జాతీయ రహదారిపై వాహనాల దారి మళ్లింపు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈనెల 16న తెల్లవారుజాము నుంచి దారి మళ్లింపు, ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని చెప్పారు. వాహనదారులు సహకరించాలని కోరారు.

# మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

## మినీ బస్సును ఢీకొట్టిన సిమెంట్ ట్రక్కు... ఏడుగురు మృతి




హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
హైదరాబాద్ నుంచి కుంభమేళాకు వెళ్లి వస్తున్న మినీ బస్సు సిమెంట్ ట్రక్కు ను ఢీకొట్టిన సంఘటనలో ఏడుగురు మృతి చెందారు.. ఈ సంఘటన మధ్యప్రదేశ్‌లో జరిగింది. మృతులు నాచారంలోని కార్తికేయ నగర్, రాఘవేంద్రనగర్ వాసులుగా తెలుస్తోంది. మృతులు నవీన్, బాలకృష్ణ, సంతోష్, శశికాంత్, రవి, ఆనంద్, మల్లారెడ్డిలుగా గుర్తించారు. మొత్తం మూడు బస్సుల్లో కుంభమేళాకు యాత్రికులు వెళ్లారు. ప్రమాదానికి గురైన బస్సు నెం. ఏపీ29 డబ్ల్యూ 1525గా గుర్తించారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో మొత్తం 14మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఘటన స్థలానికి జబల్‌పూర్ ఎస్పీ, కలెక్టర్ చేరుకున్నారు.

# ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు

-పార్లమెంటులో వైకాపా అవినతిని ప్రస్తావించాం
-సిబిఐ విచారణకు డిమాండ్ చేశాం
-టీడీపీ ఎంపీ సానా సతీష్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ
ఢిల్లీ లిక్కర్ స్కాం 2 వేల కోట్లు అయితే ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు అని టీడీపీ ఎంపీ సానా సతీష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరినట్లు తెలిపారు. విచారణలో అన్ని తేలుతాయని అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి అక్రమాలపై పార్లమెంట్‌లో ప్రస్తావించినట్లు టీడీపీ ఎంపీ సానా సతీష్ తెలిపారు. వారు చేసిన అటవీ భూముల అక్రమాలు, అక్రమ మైనింగ్, లిక్కర్ స్కాంకు సంబంధించిన అంశాలను పార్లమెంట్‌లో చెప్పానన్నారు. స్టీల్ ఎ÷-లాంట్ అంశంపై ఏనాడు వైసీపీ నేతలు మాట్లాడలేదని, 7 నెలల్లో రాష్టానికి ఎన్నో నిధులు తీసుకొచ్చామని, స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణ జరగడం లేదని స్టీల్ కేంద్ర మంత్రి స్పష్టం చేశారన్నారు. ఈ క్రమంలోనే పోలవరంపై వైసీపీకి ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం పోలవరం మొదటి ఫేస్‌లో 41 మీటర్లు నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు.వైసీపీ నేతలు కేసులు నుంచి తప్పించుకోవడం కోసం ఇవ్వన్నీ మాట్లాడుతున్నారని, వైసీపీ ఎంపీలు తమ వెంట నడవాల్సిన అవసరం లేదని సూచించారు.

# మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం

-సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు
-ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ
శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. 21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. పారిస్ జి20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.

# ఎగ్జామ్స్ భయం వీడి ముందుకు సాగాలి


స్కూల్ డేస్‌లో నేనూ అల్లరి పిల్లనే
-పరీక్షాపై చర్చా కార్యక్రమంలో నటి దీపికా పదుకొణె



న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ
స్కూల్లో చదువుకునేటప్పుడు తానూ అల్లరి పిల్లనే అని అంటున్నారు బాలీవుడ్ నటి దీపికా పదుకొణె. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏటా నిర్వహించే 'పరీక్షా పే చర్చ 'ను ఈసారి కాస్త వినూత్నంగా నిర్వహించారు. ఇందులోభాగంగా నటి దీపిక పాల్గొని.. మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు సలహాలిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోను తాజాగా ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పంచుకున్నారు.'చిన్నప్పుడు స్కూల్లో నేనూ సోఫాలు, టేబుల్స్, కుర్చీలు ఎక్కి అల్లరి చేసేదాన్ని. చదువుకునే రోజుల్లో చాలా ఒత్తిడి ఉంటుంది. ఉదాహరణకు నాకు లెక్కలంటే చాలా భయం. ఇప్పటికీ అందులో నేను వీక్‌గానే ఉంటా. అయితే, ఆ భయాన్ని అధిగమించాలి. ప్రధాని మోదీ రాసిన 'ఎగ్జామ్ వారియర్స్' పుస్తకంలో వివరించినట్లుగా.. సమస్యను లోలోపల అణచిపెట్టుకోకుండా.. బయటకు చెప్పాలి. మీ తల్లిదండ్రులు, స్నేహితులు, కుటుంబసభ్యులు, టీచర్లతో పంచుకోవాలి. జర్నల్ లేదా డైరీ రాయడం అలవాటు చేసుకోవాలి. మిమ్మల్ని మీరు వ్యక్తపర్చుకోవడం కోసం అది గొప్ప మార్గం' అని దీపిక వివరించారు. తాను కూడా ఒక దశలో కుంగుబాటు సమస్యను ఎదుర్కొన్నట్లు నటి ఈసందర్భంగా తెలిపారు. దీపిక ఎపిసోడ్‌కు సంబంధించి తాజాగా ట్రైలర్ మాత్రమే పంచుకున్నారు. పూర్తి వీడియోను ఫిబ్రవరి 12న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా ప్రధాని మోదీకి దీపిక కృతజ్ఞతలు తెలియజేశారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు.
కాగా.. 'పరీక్షా పే చర్చ'లో భాగంగా సోమవారం దిల్లీలోని సుందరవనంలో ప్రధాని మోదీ (ఖఓ ఓనీటతి) విద్యార్థులతో ముచ్చటించారు. పరీక్షలే జీవితంలో సర్వస్వంగా చూడకూడదని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇతరులతో పోల్చడం మానుకోవాలని, బయటివారికి చూపించడానికి మోడల్స్‌గా వారిని ఉపయోగించుకోకూడదని సూచించారు. ఇక ఈ ఏడాది 'పరీక్షా పే చర్చ'లో దీపికా పదుకొణెతో పాటు బాక్సర్ మేరీ కోమ్, ఆధ్యాత్మిక గురువు సద్గురు జగ్గీ వాసుదేవ్, యూట్యూబర్-టెక్నికల్ గురు రాధికాగుప్తా వంటి వివిధ రంగాల ప్రముఖులు కూడా పాల్గొని విద్యార్థులతో తమ అనుభవాలను, పరిజ్ఞానాన్ని పంచుకున్నారు. అందుకు సంబంధించిన పాడ్‌కాస్ట్ ఎపిసోడ్స్‌ను త్వరలోనే విడుదల చేయనున్నారు.


# వేసవికి ముందే భానుడి భగభగలు

## పలు ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
వేసవి ప్రారంభానికి ముందే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉదయం 8 గంటల నుంచే భానుడు దంచి భగభగమంటున్నాడు. మధ్యాహ్నం సమయాల్లో అయితే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చాలా ప్రాంతాల్లో 35 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కాగా, రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటుగా.. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే మూడు నుండి 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌కు, ఇతర జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో తీవ్రమైన వేడి ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేయటం ఖాయమని అంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ -హైదరాబాద్) అంచనా వేసింది. సోమవారం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయని చెప్పింది. ఇంకా ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 38 డిగ్రీల నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. హైదరాబాద్ నగరంలో 36 డిగ్రీల సెల్సియస్ నుండి 38 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని అంటున్నారు. ఫిబ్రవరి 19 లేదా 20 వరకు కనీసం 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు. కాగా, ఫిబ్రవరిలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే ఇక రాబోయే రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# కుంభమేళాకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ
ప్రయాణికులకు సౌకర్యార్థం కుంభమేళా జరిగే ప్రదేశాలకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేకరైళ్లు నడిపామని అధికారులు ప్రకటించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆయా రైళ్లలో సుమారు 1.30లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న గయా, దానాపూర్, పాట్నా, ఆజంఘడ్, ప్రయాగరాజ్, రక్సాల్, బనారస్, గోమతినగర్(లక్నో) ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లివచ్చారని తెలిపారు. ఇవి కాకుండా ఇతర జోన్ల నుంచి మరో 39 ప్రత్యేక రైళ్లు దక్షిణ మధ్యరైల్వే జోన్ మీదుగా వెళ్లాయని పేర్కొన్నారు. కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవకుండా లక్నో, ప్రయాగరాజ్, న్యూఢిల్లీ డివిజన్ కార్యాలయాల నుంచి సీనియర్ రైల్వే ఉన్నతాధికారులు యాత్రికుల రద్దీని పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా, ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్‌జామ్ అవుతోందని, రైళ్లు ఎక్కడివక్కడ ఆగిపోయాయని సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం సరికాదని సీపీఆర్ఓ తెలిపారు. కుంభమేళాకు ప్రయాణికులు సజావుగా వెళ్లి వస్తున్నారని పేర్కొన్నారు.

# లోపాలున్నాయి సరిచేయండి

(మొదటి తరువాయి)

మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌తో ఆయన భేటీ అయ్యారు. వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించారని కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొన్ని లోపాలు ఉన్నాయంటూ ఆయన సిఎం దృష్టికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ



వర్గీకరణ చేశారు. ఇందులో రేవంత్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారు. అందుకే వారికి ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించాలి. నివేదికలో ఉన్న లోటుపాట్లను సరిచేస్తారని ఆశిస్తున్నాం'అని మందకృష్ణ అన్నారు.

# జేఈఈ మెయిన్ ఫలితాలు విడుదల

(మొదటి తరువాయి)

స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు. ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,11,544 మంది రిజిస్టర్ చేసుకోగా.. 12,58,136మంది హాజరయ్యారు. ఈ ఫలితాల్లో 14మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. వీరిలో ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ, తెలంగాణ నుంచి బాని బ్రత




ఉండటం విశేషం. జేఈఈ (మెయిన్) పేపర్ -2 (బీఆర్క్/బి ప్లానింగ్) ఫలితాలను తర్వాత ప్రకటించనున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు జరుగుతాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులు కేటాయిస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

## సంపద సృష్టించి పేదలకు

# పంచాలన్నదే లక్ష్యం

(మొదటి తరువాయి)

నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళు_న్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించి నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు.. వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు.. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికార మిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశిరచుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే.. అధికారులూ వాళ్లే.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలని చంద్రబాబు అన్నారు. మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5 నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10 నిముషాల సేపు ఐదో బ్లాక్ లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించకపోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు

# రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం

(మొదటి తరువాయి)

నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం తాము నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖిలో చర్చించారు. రైతులు



మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధరలేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కేసీఆర్ దూరదృష్టితోనే సాధ్యమైందని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే ఊరుకోం

**-ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం**

**అమరావతి** ప్రజా స్వేచ్ఛ

దేవుడు పేరు చెప్పుకొని మంచి పనులు చేయాలని కానీ దాడులు చేయడం సరికాదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంగళవారం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు పరామర్శించారు. సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని శ్రీధర్ బాబు గుర్తుచేశారు. రాముడు పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని మహేందర్ రెడ్డి చెప్పారు.

# పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

(మొదటి తరువాయి)

పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్-2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది. మెట్రోరైలు నిర్మాణం వల్ల ఆ కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది. మెట్రో డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాత ముందుకు వెళ్లాలని కోరింది. అప్పటి వరకు మెట్రో నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టుకు ఏపీడబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు 17వ తేదీకి వాయిదా వేసింది

## ఐటిలో గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి తరువాయి)

ఊపందుకుంటు న్నాయన్నారు.దహెచ్ఐసీసీలో 32వ హైసియా హైదరాబాద్ స్టాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన కంపెనీలకు బెస్ట్ స్కిల్స్ అందిస్తున్నామని చెప్పారు. ఐటీలో మరిన్ని ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడించారు. ఏఐ, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలెటిక్స్, సైబర్ సెక్యూరిటీ ప్రపంచాన్ని ఏలబోతున్నా యని, వీటిని ఇప్పటికే అందిపుచ్చుకుంటున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సాంకేతికత వినియోగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ పారిశ్రామిక, ఐటీ హబ్‌గా ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరికీ సాంకేతికత చేరాలని తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సైన్యం, అంతరిక్షంలో సాంకేతికత వినియోగం పెరగడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్థిక, ఐటీ, ఏఐ రంగాల్లో రాణిస్తున్నామన్న శ్రీధర్ బాబు, దేశ ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ వాటా గణనీయంగా పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ వాటా మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. .

## రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

(మొదటి తరువాయి)

వరంగల్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నట్లు వెల్లడించాయి. అయితే పార్లమెంట్ సమావేశాల కారణంగా రాహుల్‌గాంధీ తన పర్యటనను తాజాగా రద్దు చేసుకున్నట్లు సమాచారం. వరంగల్ పర్యటన రద్దుతో కాంగ్రెస్ శ్రేణులు కొంత నిరుత్సాహం చెందారు.

## కులగణనలో పాల్గొని వారు బీసీలపై ప్రేమనా..?

(మొదటి తరువాయి)

కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందు మీరు కులగణనలో పాల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని.. సూచనలు, సలహాలు ఇస్తే తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రంతో దేశ వ్యాప్తంగా కుల సర్వే చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే.. బీసీ సమాజం బాధపడిందని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట కవిత లిక్కర్ నినాదం అయి పోయిందని, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు. కవితకు అప్పుడప్పుడు జాగృతి గుర్తుకు వస్తుందని, ఏమీ లేకపోతే బతుకమ్మ నినాదం ఎత్తుకుంటారని, ఆమె ఒక ఆడబిడ్డ.. ఆమెను విమర్శించాలని తమకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## అన్ని కేసులను సుప్రీం నిర్వహించలేం

(మొదటి తరువాయి)



అనుసరించి.. స్థానిక కోర్టులు, రాష్ట్ర అధికారులను ఆశ్రయించాల్సిందిగా బాధితులకు సూచించింది.నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బి.ఆర్.గవై నేతృత్వంలోని ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. మూకదాడుల బాధితులకు 'ఒకేవిధమైన' పరిహారం చెల్లించాలన్న అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. 'బాధితులు కేసు కేసుకి భిన్నంగా ఉంటారు. కొంతమందికి తీవ్రమైన గాయాలు కావచ్చు, మరికొంతమందికి అంత బాధాకరంగా ఉండకపోవచ్చు. ఒకేవిధమైన పరిహారం ఇవ్వాలని ఆదేశించడంతో బాధితులకు అన్యాయం జరుగుతుంది. గాయాల తీవ్రతను అనుసరించి ఆయా రాష్ట్రాలు నష్టపరిహారాన్ని నిర్ణయించాలి' అని జస్టిస్ గవై ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## సంపాదకీయం

# అవినీతి రాజకీయాలను ప్రజలే పాతరేయాలి !

వివిధ కేసుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను తక్షణం రాజకీయాలకు దూరంగా చేయాల్సిన అవసరాన్ని తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రజాస్వామ్యవాదులను, లేదా భారత ప్రజలను హెచ్చరించింది. చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు నేరస్తులు అయివుంటే ఆ చట్టాలు ఎలా ఉంటాయో ఊహించుకోవాలి. చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనం చూస్తున్నాం. కోర్టు తీర్పులను కాలరాస్తున్న నేతలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రజలకు కనువిప్పు కావాలి. అవినీతి, క్రిమినల్ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యం కావాలి. మాకొద్దీ దగుల్బాజీ రాజకీయమని నినదించాల్సి ఉంది. మరో అన్నా హజారే లాగా ఉద్యమించాల్సి ఉంది. ప్రజలు తమ దేశం కోసం లేదా అవినీతి లేని రాజకీయం కోసం కొంత సమయం వెచ్చించాల్సి ఉంది. చిన్న లంచం తీసుకుంటేనే అరెస్ట్ చేసి బొక్కలో వేస్తున్న మనం..ఇప్పుడు క్రిమినల్ కేసులు, డబ్బులు స్వాహా చేసిన వారిని, ప్రజాధనం లూటీ చేసిన వారిని రాజకీయాల్లో కొనసాగించడం అవసరమా అన్నది చర్చించాలి. ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిజానికి చట్టాలు చేసే పార్లమెంట్, అసెంబ్లీలో క్రిమనల్స్ లేదా కేసులు ఉన్నవారు మంచి చట్టాలు చేస్తారని అనుకోవడానికి లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఐదేళ్లు సిఎంగా పాలన చేశారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేశారు. తొమ్మిదిన్నరేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ అనేక ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే అన్నాహజారే జనలోక్‌పాల్ బిల్లు తేవాలని డిమాండ్ చేశారు. కానీ కోర్టు కేసుల్లో ఉన్న నేతలు మళ్లీ మళ్లీ ఎన్నికవుతూ...ఈ సదాశయాన్ని తుగంలో తొక్కారు. తమ విలాసాలకు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అందుకు కేజ్రీవాల్ నివాసం, విశాఖలో జగన్ కట్టించిన విలాసవంతమైన భవనాలే నిదర్శనం. ప్రజలు తిండికి, గుడ్డకు కష్టపడుతుంటే ..ప్రజాధనంతో జల్సాలు చేసే నేతలు దేశానికి అవసరమా అన్నది ప్రజలే ఆలోచించాలి. ఇకపోతే కేసులు ఎదుర్కొంటున్న నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని కూడా సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని ర ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. నిజానికి సుప్రీం వెలిబుచ్చిన అభిప్రాయాన్నే ఆనాడు అన్నాహజారే వెలిబుచ్చారు. రాజకీయ అవినీతిని తరిమేందుకు ప్రత్యేక కోర్టులు లేదా జనలోక్÷-పాల్ రావాలని డిమాండ్ చేశారు. నేను అవినీతికి వ్యతిరేకమని అంటున్న మోడీ కూడా దీనిగురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇకపోతే రాజకీయ నేతలు తెలివిలో ఆరితేరారు. లాలూప్రసాద్పై కేసు రాగానే ఆయన భార్యను రంగంలోకి దింపారు. తరవాత కుమారుడు రంగంలోకి దిగాడు. శిక్షపడిన వారిని పార్టీ పదవుల్లో ఉండరాదని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తో పార్టీని నడిపిస్తున్నారు. అందువల్ల అన్ని రకాల పరిస్థితులను ఊహించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేం తీసుకునే నిర్ణయం లోపభూయిష్ఠంగా ఉండరాదు. అలా ఉంటే తీర్పు ఎలాంటి ప్రభావం చూపకపోగా, వ్యవస్థపై ప్రజలు మరింతగా విశ్వాసం కోల్పోతారని కూడా సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. అందుకే రాజకీయాలు నేరమయం కావడం తీవ్ర అంశమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్రిమినల్ కేసుల్లో దోషిగా తేలినవారు పార్లమెంటుకు ఎలా వస్తారని విస్మయం వ్యక్తం చేసింది. 42 శాతం మంది సిటింగ్ సభ్యులపై పెండింగ్ కేసులుండడం సిగ్గుచేటని తెలిపింది. శిక్షపడ్డ ప్రజాప్రతినిధులపై కేవలంఆరేళ్ల పాటే అనర్హత వేటు వేసి వదిలేస్తే ఎలా అని కూడా సంశయించింది. వారిపై శాశ్వత వేటు వేయాలి.. చట్టాలు చేసేవారు పవిత్రంగా ఉండాలని వ్యాఖ్యానించింది. దోషిగా తేలిన వ్యక్తి రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం సరైనదేనా అని కూడా ప్రశ్నించింది. సుప్రీం అభిప్రాయం ప్రకారం నేరాలకు పాల్పడి శిక్ష పడ్డ రాజకీయ నేతలు చట్టసభల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించడం అవసరం. అప్పుడే మన ప్రజాస్వామ్యంలో కళంకితును దూరం చేయగలం. ఈ విషయంలో మూడు వారాల్లోగా అభిప్రాయాన్ని తెలపాలంటూ సుప్రీంకోర్టు కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించిన నేపథ్యంలో వారి అభిప్రాయం ఎలా ఉన్నా ప్రజలు ముఖ్యంగా ఓటేస్తున్న ఓటర్లు చర్చించాలి. క్రిమినల్ కేసుల్లో ఉన్నవారిని నెత్తికి ఎత్తుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విచారణ చేయాలి. రాజకీయాలు నేరమయం కావడం తీవ్రమైన అంశంగానే చూడాలి. చట్టసభల ప్రతినిధులపై కేసుల విచారణ వేగవంతం చేయాల్సిందే. నేరచరిత్ర ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలను శాశ్వతంగా చట్టసభల్లో ప్రవేశించకుండా వేటువేయాలనే సుప్రీం అభిప్రాయానికి అనుగుణంగా ఓటర్లు స్పందించాలి. జనం స్పందించాలి. నేరమయ రాజకీయాలకు పాతరేయాలి. ప్రతిపాదనపై కేంద్రం, ఎన్నికల కమిషన్ స్పందించాలని కోరినా అల ఆజరుగుందని అనుకోవడానికి లేదు. వారు సానుకూలంగా స్పందిస్తారని ఆశించడం కూడా అత్యాశే అవుతుంది.

# ఢిల్లీ గుణపాఠం




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపొంది దశాబ్దానికిపైగా అధికారంలో ఉన్న ఆమాద్మీ (ఆప్) నుంచి అధికార పీఠాన్ని చేజిక్కించుకుంది. దాదాపు 27 ఏళ్ల తర్వాత రాజధానిలో అధికారం ఆశ బిజెపి నెరవేర్చుకుంది. కాగా కర్ణుడి చావుకు ఎన్ని కారణాలున్నాయో ఆప్ ఓటమికి అంతకుమించిన కారణాలు కనిపిస్తాయి. ఆ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజా వ్యతిరేకత ఒకటి. పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోడియా సహా పలువురు ప్రముఖుల ఓటమి ప్రజల్లో గూడు కట్టుకున్న ఆగ్రహాన్ని తెలుపుతుంది. గత రెండు ఎన్నికల్లో కంటే ఈ సారి పది శాతం ఓట్లను ఆప్ కోల్పోవడం ఆ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకతను ప్రస్ఫుటిస్తుంది. ఆప్ సర్కారు తాను ప్రజలకు ఇచ్చిన పలు వాగ్దానాలను అమలు పర్చడంలో విఫలమైంది. కేజ్రీవాల్, సిసోడియా, జైన్ సహా పలువురిపై బిజెపి ప్రేరేపిత అవినీతి ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టడంలో వెనకబడింది. ఇ.డి, సిబిఐ వంటి కేంద్ర సంస్థలను ఉసిగొల్పిన బిజెపి రాజకీయ కక్ష సాధింపు చర్యలను ప్రజలకు వివరించే విషయంలో తొట్రుపాటుకు లోనైంది. ఇది బిజెపి ఎక్కుపెట్టిన 'అవినీతి' ప్రచారం ప్రజల్లోకెళ్లడానికి పనికొచ్చింది. ఎన్నికల్లో ఆప్‌కు పోటీగా బిజెపి ఇబ్బడిముబ్బడిగా పారించిన హామీలు, సరిగ్గా అదే సమయంలో బడ్జెట్ సందర్భంగా ఆదాయపన్నులో చేస్తామన్న సవరణలు ఢిల్లీలో ప్రధాన స్రవంతి ఓటర్లయిన మధ్యతరగతిని ఆకర్షించాయి. క్షేత్ర స్థాయికంటా సంఘ పరివారం చేసిన మెజార్టీ మత ఓటర్ల సమీకరణ, ప్రజల్లో చీలిక కోసం చేసిన ప్రచారం ఆప్‌ను ఓటమి వైపు నడిపించాయి. కేజ్రీవాల్‌ను, ఆప్‌ను రాజకీయంగా బిజెపి ఎంతగా ఇబ్బందులపాల్జేసినా ఆప్ పట్ల ప్రజల మద్దతును అంతగా తగ్గించలేక పోయిందని ఓటింగ్ శాతాన్ని బట్టి అర్థమవుతుంది. మొత్తం 70 స్థానాలుండగా బిజెపికి 48, ఆప్‌కు 22 దక్కాయి. సీట్ల సంఖ్యలో వ్యత్యాసం ఉన్నా బిజెపికి, ఆప్‌కు మధ్య ఓట్ల శాతం 1.99 శాతం మాత్రమే. బిజెపికి 45.56 శాతం ఓట్లు రాగా ఆప్‌కు లభించిన ఓట్లు 43.57 శాతం. దీన్నిబట్టి ఢిల్లీలో వార్ వన్ సైడ్ కాదని, టగ్ ఆఫ్ వార్ నడిచిందని తెలుస్తుంది. హోరా హోరీ పోరు మూలంగానే కేజ్రీవాల్, సిసోడియా, పలువురు ఆప్ మంత్రులు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. మరో ముఖ్య విషయమేంటంటే.. బిజెపికి, ఆప్‌కు మధ్య ఉన్న ఓట్ల తేడా కంటే కాంగ్రెస్‌కు ఎక్కువ ఓట్లు రావడం. కాంగ్రెస్ మూడవ సారి కూడా ఢిల్లీలో ఖాతా తెరవలేదు. కానీ ఆ పార్టీకి 6.34 శాతం ఓట్లు వచ్చాయి. గత ఎన్నికల్లో కంటే 2.1 శాతం ఓట్లు ఆ పార్టీకి పెరిగాయి. ఆప్, కాంగ్రెస్ మధ్య అవగాహన ఉన్నట్లయితే బిజెపి గెలుపును నిలువరించొచ్చన్న అభిప్రాయం విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. కేజ్రీవాల్ 4 వేల ఓట్ల వ్యత్యాసంతో బిజెపి అభ్యర్థిపై ఓడిపోగా అక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి అంతకంటే ఎక్కువ ఓట్లు వచ్చాయి. సిసోడియాపై బిజెపి 675 ఓట్ల తేడాతో గెలవగా, ఆ స్థానంలో కాంగ్రెస్‌కు 7 వేల ఓట్లు పోలయ్యాయి. ఈ విధంగా దాదాపు 14 స్థానాల్లో బిజెపి గెలిచింది. అంతే సీట్ల తేడాతో ఆప్ అధికారానికి దూరమైంది. హిందూత్వ, కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్న బిజెపి దేశానికి ప్రమాదం. అటువంటి బిజెపిని రాజకీయంగా, సైద్ధాంతికంగా వెనక్కి కొట్టగలిగేది లౌకిక, ప్రజాతంత్ర శక్తుల ఉమ్మడి వేదిక. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇండియా బ్లాక్ రూపంలో అది ముందుకొచ్చింది. బ్లాక్‌లోని పార్టీల మధ్య కీచులాటలు అంతిమంగా బిజెపికి లాభిస్తున్నాయి. గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అదే జరిగింది. వాటి నుంచి గుణపాఠాలు నేర్వని కారణంగా ఢిల్లీలో సైతం అలాంటి అనుభవమే ఎదురైంది. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు వస్తుండగానే జమ్మూ కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా 'మీలో మీరు కొట్టుకుంటూ ఉండండి..' అన్న వాఖ్య అక్షరాలా నిజం. ఢిల్లీ విజయంతో చంద్రబాబు వంటి వారు ఇక దేశానికి కావాల్సింది మోడీ నమూనానేనంటున్నారు. జార?ండ్‌లో అది ఏమైందో ఆ అపర దార్శనికులు వెల్లడిస్తే బాగుంటుంది. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఎదుర్కొంటున్న సవాళ్లను మరోసారి ఆవిష్కరించాయి.

# కొత్త సమస్యల్లో వీసీల నియామకాలు



భారతదేశపు మొదటి ఉపరాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కమిటీ సూచన మేరకు భారత ప్రభుత్వం పార్లమెంటు చట్టం ద్వారా 1953లో 'విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం' (యూజీసీ)ను ఏర్పాటు చేసింది. దేశంలోని విశ్వవిద్యాలయాలను ఈ సంస్థ పరిధిలోకి తీసుకొచ్చి డిగ్రీలు ప్రదానం చేసే అవకాశం కల్పించడం ఈ సంస్థ బాధ్యత. విశ్వవిద్యాలయాల్లో, కళాశాలల్లో విద్యా ప్రమాణాలను పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం, నాణ్యమైన విద్యను బోధించడం, నాణ్యత కలిగిన పరిశోధనలు జరిగేలా చూడటం యూజీసీ బాధ్యత. డీమ్డ్ విశ్వవిద్యాలయాల స్థాపనలో మానవ వనరుల అభివృద్ధి శాఖకు యూజీసీ కమిటీల ద్వారా సిఫార్సు చేయటం, అర్హత కలిగిన విశ్వవిద్యాలయాలను, కళాశాలలను గుర్తించి వాటికి ఆర్థిక సహాయం చేయటమే కాకుండా, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో యూజీసీ ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఉత్కృష్ట ప్రమాణాలతో నడుస్తున్న కళాశాలలను గుర్తించి, స్వయం ప్రతిపత్తి హోదా కలిగించటం, ఆర్థిక సహాయం చేయటం, ఉన్నతమైన విశ్వవిద్యాలయాలలో పరిశోధనలకు ఎక్కువ నిధులు కేటాయించటం మొదలైనవి యూజీసీ బాధ్యతలుదేశంలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, పార్లమెంటరీ చట్టం ద్వారాబీ రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, రాష్ట్ర అసెంబ్లీ చట్టం ద్వారా ఏర్పాటవుతాయి. యూజీసీ కమిటీ సిఫార్సు మేరకు కేంద్రీయ విద్యాశాఖ యూజీసీ చట్టం ద్వారా (%ావష్ఱశీఅ 3 శీట ఖ.+.జ ఖష్%) విశ్వవిద్యాలయాలు ఏర్పాటవుతాయి. ఇక రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, ఆయా రాష్ట్ర శాసనమండలి, ప్రభుత్వాల చట్టం ద్వారా అనుమతులతో ఏర్పడతాయి. భారతదేశంలో ప్రస్తుతం 1000 పైచిలుకు విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. వీటిలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు కాగా, దాదాపు 375 రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, నాలుగు వందల పైచిలుకు రాష్ట్ర ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఇక పోతే 130 పైగా డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఈ విశ్వవిద్యాలయాలు సమర్థంగా, ప్రగతి పథంలో పయనించాలంటే సమర్థత కలిగిన, మంచి అనుభవం కలిగిన విద్యావేత్తలను కులపతులుగా నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉపకులపతులుగా ఎటువంటి వారిని నియమిస్తే విశ్వవిద్యాలయాలు బాగుపడుతాయో పలు కమిటీలు, రాధాకృష్ణ కమిటీ (1948), డాక్టర్ కొఠారి కమిటీ (1966), జ్ఞానం కమిటీ (1990), రామ్‌లాల్ పరీఖ్ కమిషన్ (1993) విలువైన సూచనలు ఇచ్చాయి. ఈ కమిటీలు కూడా మంచి పరిజ్ఞానం, పరిపాలన దక్షత కలిగిన వ్యక్తులను, విశ్వవిద్యాలయ ఉపకులపతులుగా నియమించడం మంచిదన్న అభిప్రాయం వ్యక్తం చేశాయి. పరీఖ్ కమిటీ అయితే ప్రభుత్వ అధికారులు కాకుండా విద్యాసంస్థల పరిపాలన అనుభవం కలిగిన వారిని నియమించటం మంచిదని అభిప్రాయం వ్యక్తం చేసింది. కొత్త యూజీసీ నిబంధనల ప్రకారం పరిశ్రమల విభాగం నుంచి గాని, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ నుంచి గాని, పబ్లిక్ పాలసీ నుంచి గాని, ఇంకా పరిశోధన సంస్థల నుంచి గాని మంచి విద్యావేత్తలను విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులుగా నియమించవచ్చు. ఈ ప్రతిపాదనలు కొత్త సమస్యను తీసుకువచ్చాయి. ఏ ఏ సంస్థలు నిపుణులు ఆయా సంస్థలకు అధిపతిగా ఉండటం మంచిది. ఒక సంస్థ నుంచి విద్యారంగంలో అనుభవం లేని వ్యక్తులను, విశ్వవిద్యాలయ వ్యవస్థలో పరిపూర్ణ జ్ఞానం లేని వ్యక్తులను ఉపకులపతులుగా నియమించటం ఆలోచించదగ్గ విషయం. ఇక పోతే విశ్వవిద్యాలయ రంగంలో మంచి అనుభవం కలిగిన సమర్థమైన వ్యక్తులను ఉపకులపతులుగా నియమించడం ఎంతైనా సమంజసం. రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఉపకులపతులను సెర్చ్ కమ్ సెలక్షన్ కమిటీ సిఫార్సు చేసిన మూడు పేర్లలో రాష్ట్ర గవర్నర్ ఒకరిని ఉపకులపతిగా నియమిస్తారు. ప్రస్తుతం సెర్చ్ కమ్ సెలెక్షన్ కమిటీ మెంబర్లుగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒకరు, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ద్వారా ఒకరు, యూజీసీ నుంచి ఒకరు సభ్యులుగా ఉంటారు. యూజీసీ కొత్తగా తెచ్చిన సవరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తరఫున సభ్యుడి బదులుగా గవర్నర్ తరఫున సభ్యుడిని ప్రతిపాదించి రాష్ట్ర ప్రభుత్వాలలో ఒక అలజడి తీసుకొచ్చింది. యూజీసీ కొత్తగా తీసుకొచ్చిన సవరణను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యతిరేకించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం, విద్యావేత్తలూ వ్యతిరేకిస్తున్నారు. బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మార్పును వ్యతిరేకిస్తాయని అనటంలో సందేహం లేదు. సెర్చ్ కమ్ సెలక్షన్ కమిటీల విషయానికొస్తే కేంద్ర విశ్వవిద్యాలయాలకు కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల శాఖ నుంచి ఇద్దరు మెంబర్లు ఉండగా, ఒకరు విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కమిటీ నామినేట్ చేసిన వ్యక్తి కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురూ వచ్చిన అప్లికేషన్లు పరిశీలించి ముగ్గురు వ్యక్తులను కేంద్ర మానవ వనరుల శాఖకు పంపిస్తారు. ఆ శాఖ వీరి పేర్లను రాష్ట్రపతికి సమర్పిస్తుంది. ఆ జాబితా నుంచి ఒకరిని కేంద్రీయ విశ్వవిద్యాలయ కులపతిగా నియమిస్తారు. కేంద్ర మానవ వనరుల శాఖ నోటిఫికేషన్ ద్వారా విశ్వవిద్యాలయం ఉపకులపతిని నియమిస్తారు. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే కేంద్ర ప్రభుత్వానికి కావాల్సిన వ్యక్తిని రాష్ట్రపతి నియమిస్తారు. ఇక రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒకరు, విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కమిటీ నుంచి ఒకరు, యూజీసీ నుంచి ఒకరు ముగ్గురు సభ్యులు సెర్చ్ కమ్ సెలక్షన్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ ముగ్గురు సభ్యులు మూడు పేర్లను రాష్ట్ర విద్యాశాఖకు సమర్పిస్తారు. ఈ మూడు పేర్లను గవర్నర్‌కు పంపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక వ్యక్తిని సూచిస్తుంది.

## తూప్రాన్ టిడిపి నాయకుడిని పరామర్శించిన బక్కని



తూప్రాన్, ఫిబ్రవరి 11 ప్రజా స్వేచ్ఛ

తూప్రాన్ టిడిపి టౌన్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాడూర్ బాలనర్సింహ కాలు, చేయి పనిచేయక అనారోగ్యానికి గురియవడంతో టిడిపి పోలిట్ బ్యోరో సభ్యులు బక్కని నర్సింలు, మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇళ్లేందుల రమేష్ తాడూర్ బాలనర్సింహ ఇంటికి వెళ్లి పరామర్శించారు. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యోరో సభ్యులు బక్కని నర్సింలు, మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇళ్లేందుల రమేష్, పార్లమెంట్ ఆడహాక్ కమిటీ నాయకులు అశోక్ గుప్తా, జనార్ధన్ ముదిరాజ్, బాయి కాడినర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు దేవాలయ ప్రధాన అర్చకుని పై దాడిని ఖండించిన బీజేపీ నేత తల్లోజు ఆచారి



మొయినాబాద్, ఫిబ్రవరి 11 ప్రజా స్వేచ్ఛ

చిలుకూరు దేవాలయం ప్రధానార్చకులు శ్రీ రంగరాజన్‌పై జరిగిన హత్యాయత్నాన్ని బీజేపీ జాతీయ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి తీవ్రంగా ఖండించారు. తల్లోజు ఆచారి మాట్లాడుతూ, "ఆయనపై దాడి చేసిన వారిపై లోతైన దర్యాప్తు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తూ హిందూ దేవాలయాల పరిరక్షణ ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తున్న ఆయనపై దాడి క్షమించరానిది" అని అన్నారు. రామరాజ్యం పేరుతో వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొంతమంది రాక్షసంగా వ్యవహరించడం తగదు. ఇటువంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలను ఉపేక్షించేదే లేదన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్య అవసర సరుకులు అందచేసిన ఎర్రోళ్ల రాఘువేందర్



కద్తాల్, ఫిబ్రవరి 11ప్రజా స్వేచ్ఛ

ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన పాషా బాయ్ కుటుంబాన్ని ఈ రోజు తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘువేందర్ పరామర్శించి, వారి బాగోగులు తెలుసుకుని, వారిలో మనోధైర్యాన్ని నింపి ఏ ఆపద వచ్చినా మేముంటామని చెప్పి, 50 కిలోల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సిలివేరు మాధవులు, ఎర్రోళ్ల యాదయ్య, మాజీ వార్డు సభ్యులు కేశని బుచ్చయ్య, మూడ యాదగిరి, చెన్నమోని కృష్ణ, ఇమ్రాన్ బాబా, క్యామ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ లో చేరిన సభావత్ శ్రీనివాస్ నాయక్ దంపతులు



ఢిల్లీ, ఫిబ్రవరి 11ప్రజా స్వేచ్ఛ

ఢిల్లీలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్ మరియు ఆయన సతీమణి సభావత్ విజయ కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలకు ఆకర్షితులయ్యామని, బీజేపీ కుటుంబంలో భాగస్వాములు కావాలనే కోరికతో నరేంద్ర మోదీని కలిశారు. కష్టపడి పనిచేస్తే పార్టీలో తప్పక గుర్తింపు లభిస్తుందని ప్రోత్సహిస్తూ, వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. మాజీ ఎంపి సీతారాం నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ నేతృత్వంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ నేనావత్, రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలి





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ

ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి సంబంధించి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, రీచ్‌ల వద్ద వెంటనే తనిఖీలు చేపట్టాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

-గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యతను హైడ్రాకు అప్పగించారు.

-ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు.

– ఆ విషయంలో ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని చెబుతూ అవసరమైతే తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని చెప్పారు. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా జరగాలని, విధి నిర్వహణలో పర్మనెంట్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించాలంటూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులకు పలు సూచనలు చేశారు.

-బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. అందుకు జిల్లాల వారిగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి.

-అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా ఏర్పాటు చేయాలి. ప్రతి రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్‌తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఏర్పాటు చేయాలి.

-రవాణాకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోగా వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలి. ప్రాంతాల వారిగా సమీప రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా వ్యవస్థ ఏర్పడాలి.

-సమస్య తలెత్తినప్పుడు వెంటనే పరిష్కారం జరగాలి. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలి. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించిన సీఎం


– నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి.

-ఆన్‌లైన్ బుకింగ్ విధానంలో పలు మార్పులు జరగాలి. ఆఫీస్ టైమింగ్స్‌లో బుకింగ్ చేసుకునేలా బుకింగ్ వేళల్లో మార్పు చేయాలి.

-ఈ సమీక్షా సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ గారు, హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ అంటే ఏమిటి?





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ

డిజిటల్ అరెస్ట్ అనేది ఒక రకమైన సైబర్ మోసం, ఇందులో మోసగాళ్లు పోలీసులు లేదా ప్రభుత్వ అధికారులుగా నటించి, బాధితుల నుంచి డబ్బు లేదా వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించేందుకు ప్రయత్నిస్తారు. "డిజిటల్ అరెస్ట్" అనే పదం, బాధితుడు వాస్తవికంగా కాకుండా డిజిటల్ విధానంలో అరెస్టు చేయబడ్డట్లు భావించబడే పరిస్థితిని సూచిస్తుంది.

### ఇది ఎలా పని చేస్తుంది?

-మోసగాళ్లు బాధితులను ఫోన్, ఇమెయిల్, మెసేజ్ లేదా సోషల్ మీడియా ద్వారా సంప్రదిస్తారు.

-వారు పోలీసు లేదా ప్రభుత్వ సంస్థల ప్రతినిధులుగా నటిస్తారు.

-నకిలీ ప్రభుత్వ చిహ్నాలు లేదా లోగోలు ఉపయోగించవచ్చు.

-బాధితుడిపై అరెస్ట్ వారెంట్ ఉందని చెప్పవచ్చు.

-ఆన్‌లైన్ నేరాలకుగాను విచారణ జరుగుతోందని భయపెట్టవచ్చు.

-వెంటనే డబ్బు చెల్లించాలని లేదా వ్యక్తిగత వివరాలు చెప్పాలని డిమాండ్ చేయవచ్చు.

-సహకరించకపోతే అరెస్టు చేస్తామని బెదిరించవచ్చు.

-నిరంతర వీడియో కాల్‌లో ఉండాలని మోసం చేయవచ్చు.

### మీరు ఎలా రక్షించుకోవాలి?

పోలీసులు లేదా ప్రభుత్వ అధికారులు అంటూ డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం అడిగినవారిని నమ్మవద్దు.

-మీరు ఏదైనా అనుమానాస్పద కాల్, మెసేజ్, లేదా ఇమెయిల్ అందుకున్నట్లయితే, సైబర్ నేర సహాయ కేంద్రం 1930 లో ఫిర్యాదు చేయండి.

-మోసపూరిత సమాచారాన్ని చక్షు పోర్టల్ ద్వారా రిపోర్ట్ చేయవచ్చు.

-ఎప్పుడూ అప్రమత్తంగా ఉండండి, మరియు ఏమైనా సందేహాలుంటే మీ స్నేహితులు, కుటుంబ సభ్యులు, సహోద్యోగులతో చర్చించండి. మల్లెల ఉషారాణి అడ్వకేట్ భద్రాద్రి కొత్తగూడెం

ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# పంచాయతీ పోరు..పరీక్షల తర్వాతే ?






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

-ముందుగా పెట్టాలంటే పరుగులు తీయాల్సిందే
-3 విడతల్లో నిర్వహించాలని ఈసీ యోచన
-బ్యాలెట్ బాక్సుల సేకరణ, బూత్‌ల గుర్తింపు పూర్తి
-కొనసాగుతున్న ఎన్నికల సిబ్బంది నియామకం, శిక్షణలు

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**
ఇంటర్మీడియెట్ బోర్డు పరీక్షలు మరో 25 రోజుల్లో మొదలు కానున్న నేపథ్యంలో రాష్ట్రంలో పంచాయతీరాజ్ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న అంశంపై రాజకీయ వర్గాల్లో సర్వత్రా చర్చ కొనసాగుతోంది. మార్చి 5న మొదలయ్యే ఇంటర్మీడియెట్ పరీక్షలకు ముందు పెడతారా? మార్చి 21న మొదలై ఏప్రిల్ 4 వరకు సాగే పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాక చేపడతారా? అనేది తేలాల్సి ఉంది. రిజర్వేషన్ల ఖరారు కోసం ఉద్దేశించిన ప్రత్యేక కమిషన్ సోమవారమే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా పంచాయతీరాజ్ సంస్థలైన గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించి స్థానిక పరిస్థితులు, జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను నిర్ణయించాల్సి ఉంటుంది. ఈ కసరత్తు పూర్తి చేయడానికే పంచాయతీరాజ్ శాఖకు కనీసం పది రోజుల సమయం పడుతుందని అంచనా. అన్నీ సిద్ధం చేసుకొనే సరికి ఇంటర్ పరీక్షలు వస్తాయి. వెనువెంటనే పదో తరగతి పరీక్షలు. ఇప్పటికే ఎన్నికల విధులకు జూనియర్ లెక్చరర్లను, ఉపాధ్యాయులను వినియోగించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలు ఇంటర్ పరీక్షల ప్రారంభానికి ముందు గానీ, పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాక గానీ చేపట్టాల్సి ఉంటుంది. 25 రోజుల్లో మొత్తం ప్రక్రియను పూర్తి చేయడం సాధ్యమవుతుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుగానే ఏర్పాట్లు చేసేసింది. 2019లో పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించారు. నోటిఫికేషన్‌కు ఎన్నికల నిర్వహణకు మధ్య రెండు వారాల వ్యవధి ఇచ్చారు. ఒక్కో దశ ఎన్నికకు మధ్య 5 రోజుల విరామం ఇచ్చారు. జిల్లాల వారీగా ఎక్కడి బ్యాలెట్ బాక్సులను అక్కడే ఉపయోగించారు. మూడు దశల్లో పోలింగ్ అయ్యాక ఒకేరోజు ఓట్ల లెక్కింపు చేపట్టారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు కలిపి 2 విడతల్లో నిర్వహించారు. అయితే, ఈ సారి ప్రభుత్వం నుంచి వచ్చే సూచనలను బట్టి, నిర్వహణకు అందుబాటులో ఉన్న కాలాన్ని బట్టి కొన్ని మార్పులు చోటు చేసుకొనే అవకాశం ఉంది. అంటే, పరీక్షలకు ముందు స్వల్ప వ్యవధిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలంటే దాన్ని రెండు విడతలకు కుదించే అవకాశం ఉంది. లేదా రెండు విడతల్లో నిర్వహించే ఎంపీటీసీ, జెడ్పీటీసీల ఎన్నికలను ఇంటర్ పరీక్షలకు ముందే నిర్వహించి పంచాయతీ ఎన్నికలను పరీక్షల సీజన్ ముగిసేదాకా వాయిదా వేసే అవకాశం ఉంది. పంచాయతీ ఎన్నికలను ఏప్రిల్లో, ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలను మరి కొన్ని నెలల తర్వాత నిర్వహించే అవకాశం ఎక్కువగా ఉందని అంటున్నారు.

**ఎన్నికల సంఘం రెడీ.!!**
పంచాయతీ ఎన్నికలకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉంది. వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, సిబ్బంది వివరాల సేకరణ, ఎన్నికల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల నియామకం, పోలింగ్ స్టేషన్ల పరిధిలో పోలింగ్ అధికారి, సహాయ పోలింగ్ అధికారి నియామకం పూర్తయింది. రెండు రోజుల్లో శిక్షణ పూర్తవుతుంది. బ్యాలెట్ బాక్స్‌లతో మూడు దశల్లో నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ప్రణాళికలు రూపొందించుకుంది. పక్క రాష్ట్రాల నుంచి కూడా బ్యాలెట్ బ్యాక్సులు తెప్పించారు. పంచాయతీ ఎన్నికలతో సంబంధం లేకుండా ఎంపీటీసీ ఎన్నికలు రెండు విడుతల్లో, జెడ్పీటీసీ ఎన్నికలు ఒకే విడతలో విడివిడిగా చేపట్టే అవకాశం ఉందని సమాచారం. పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్లు, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ఒక అధికారి పర్యవేక్షణలో జరిగితే, పోలింగ్ మరో అధికారి పర్యవేక్షణలో జరుగుతుంది. వీరిద్దరే కాకుండా పోలింగ్ సిబ్బంది కూడా ఉంటారు. ప్రతీ 200 మంది ఓటర్లకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ సిబ్బంది ఉంటారు. ఓటర్ల సంఖ్య 650 దాటితే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తారు. ఈ కసరత్తు ఇప్పటికే పూర్తయింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక

## - సీఎం రేవంత్ రెడ్డి?

**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**
రేవంత్ రెడ్డి, సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. సామాన్య వినియోగదారు లకు తక్కువ ధరకు ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. ఇప్పటి వరకు ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలని రేవంత్ ఆదేశించారు. తెలంగాణలో సేకరిస్తున్న ఇసుకలో 80 శాతం హైదరాబాద్‌లో వినియోగం అవుతున్న నేపథ్యంలో రాజధాని నగరం పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాను అరికట్టే కీలక బాధ్యతను ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలోని హైడ్రాకు అప్పగించారు. ఇప్పటికే హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణను అడ్డుకొనే బాధ్యతను హైడ్రా చేపట్టింది. సమీక్ష నిర్వహించిన సీఎం గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. తన నివాసంలో అధికారులతో



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

సమీక్షించారు.. సమావేశంలో సీఎం సలహా దారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఖనిజాభి వృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇతర ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. ఉచిత ఇసుకకు చర్యలు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేదలు నిర్మించు కుంటున్న ఇళ్లకు ఉచిత ఇసుకను అందించడానికి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించా రు. అక్రమరవాణాను అరికట్టి, పేదలు, సామాన్య వినియో గదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని పిలుపుని చ్చారు. ఇసుక రవాణా పర్యవేక్షణ కోసం ప్రత్యేకాధికారులను నియమించాలని చెప్పారు. ఇసుక బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికా రులను ఆదేశించారు. ఎప్పుడూ ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. ఇసుకను బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారిని ఉపేక్షిం చవద్దని వారిపై ఉక్కు పాదం మోపాలని సూచిం చారు. ఎక్కడెక్కడ ఇసుక రీచ్‌లు ఉన్నాయో అక్కడ తనిఖీ లు చేపట్టాలన్నారు. తప్పు జరుగుతున్నట్టు అనుమానం ఉంటే వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది ప్రసక్తే ఉండకూడదని అధికారు లకు ఫుల్ పవర్స్ ఇచ్చారు.

# బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు



**హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ**
బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు మంగళవారం మెట్ పల్లి లోని కాంగ్రెస్ పార్టీ ఆఫిస్ లో జువ్వాడి నర్సింగరావు ను పలు కులసంఘాల నాయకులు కలిశారు.ఈ సందర్భంగా కుల సంఘాల భవనాలు,అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలలో గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీలు,అభివృద్ధి చేపట్టిందన్నారు.అలాగే రైతుల సంక్షేమానికి రుణమాఫీ చేసిందని,రైతు భరోసా మంజూరు చేసిందన్నారు. టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు ప్రజలు మొగ్గ చూపుతున్నారని , విశ్వసం తో కాంగ్రెస్ ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

**అడ్వకేట్ అల్లె రాము ను సన్మానించిన జువ్వాడి నర్సింగరావు**
కోరుట్ల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ అల్లె రాము బార్ అసోసియేషన్ లో సభ్యత్వం పొంది కోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు మంగళవారం అడ్వకేట్ అల్లె రాము ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టైగర్ ఆలీ నవాబ్, మా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరి లక్ష్మీరాజం ఉన్నారు.ం

# బిజినెస్

## సింగిల్ చార్జింగ్ పై 501 కిలోమీటర్ల ప్రయాణం..

### ఈ ఓలా ఎలక్ట్రిక్ బైక్ రేంజే వేరు



ఓలా కంపెనీ నుంచి రోడ్ స్టర్ ఎక్స్, రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్ అనే పేర్లతో ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు విడుదలయ్యాయి. ఈ రెండు వాహనాలు మంచి లుక్ తో ఆకట్టుకుంటున్నాయి. ఇవి వేర్వేరు బ్యాటరీ ప్యాక్ లలో లభ్యమవుతున్నాయి. వీటి ప్రారంభ ధరను రూ.89,999గా నిర్ణయించారు. ఇప్పటికే బుక్కింగ్ లు మొదలు కాగా, వచ్చే నెల నుంచి డెలివరీలు ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా ప్రతి వాహనంపై రూ.15 వేల తగ్గింపును ఓలా ప్రకటించింది. ఈ కథనంలో తెలిపిన ధరకంటే రూ.15 వేలకు తక్కువగా కొనుగోలు చేయవచ్చు.

**రోడ్ స్టర్ ఎక్స్**

ఓలా రోడ్ స్టర్ ఎక్స్ మోడల్ మూడు రకాల బ్యాటరీ ప్యాక్ లలో లభిస్తోంది. వీటిలో 2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వచ్చే బేస్ వేరియంట్ ధరను రూ.89,999గా నిర్ణయించారు. పూర్తి సింగిల్ చార్జింగ్ తో దాదాపు 144 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. గంటకు 105 కిలోమీటర్ల గరిష్ట వేగంతో పరుగులు తీస్తుంది.

3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన వేరియంట్ రూ.99,999కు అందుబాటులో ఉంది. దీని టాప్ స్పీడ్ గంటకు 125 కిలోమీటర్లు. సింగిల్ చార్జింగ్ తో గరిష్టంగా 201 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది.

4.5 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ధర రూ.1,19,999 పలుకుతోంది. సింగిల్ చార్జింగ్ తో 259 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. గంటకు 125 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు.

ఈ మూడు వేరియంట్లు ఓలా మూవ్ ఓఎస్5తో పనిచేస్తాయి. వీటిలో 4.3 అంగుళాల ఎల్సీడీ స్క్రీన్ అమర్చారు. స్పోర్ట్స్, నార్మల్, ఎకో అనే మూడు మోడళు ఉన్నాయి. ఏబీఎస్, డిస్క్ బ్రేకులు వంటి సదుపాయాలు ఉన్నాయి.

## ఆపిల్ ఐఫోన్ల ఎగుమతుల్లో భారీ రికార్డు..

### – ఎన్ని కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయంటే..?



ఐఫోన్ల ఎగుమతుల్లో మన దేశం ఒక గొప్ప మైలురాయిని చేరుకుంది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం (ఎఫ్ వై25)లోని మొదటి పది నెలల్లోనే వాటి విలువ ఒక ట్రిలియన్ దాటింది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఇలాంటి ఘనత సాధించడం ఆపిల్ కంపెనీకి ఇదే మొదటిసారి. మొత్తానికి లెక్కిస్తే మన దేశం నుంచి ఆపిల్ ఎగుమతులు 2024 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్య 31 శాతం ఎదుగుదలను నమోదు చేశాయి. వాటి విలువ సుమారు రూ.76 వేల కోట్లకు చేరుకుంది. ఒక్క జనవరిలోనే రూ.19 వేల కోట్ల విలువైన ఎగుమతులు జరగడం విశేషం. భారత దేశం నుంచి ఐఫోన్ల ఎగుమతులు పెరగడానికి వివిధ కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా మన దేశంలో ఐఫోన్లను అసెంబుల్ చేసే ఫాక్స్ కాన్, టాటా ఎలక్ట్రానిక్స్, పెగాట్రాన్ సంస్థలతో ఆపిల్ భాగస్వామ్యం కావడం ముఖ్య కారణం. 2024 డిసెంబర్ లో రూ.14 వేల కోట్ల ఉత్పత్తి జరగ్గా, తర్వాత నెల అయిన జనవరిలో రూ.19 వేల కోట్లకు ఆ విలువ పెరగడం విశేషమే.ఆపిల్ ఫోన్ల ఎగుమతుల్లో 2024 అక్టోబర్ నుంచి గణనీయమైన పెరుగుదల నమోదైంది. ప్రపంచ వ్యాప్తంగా ఐఫోన్ 16 విడుదల అయినప్పటికీ నుంచి ఆదరణ పెరిగింది. ఆ ఫోన్ ను మన దేశంలో కూడా తయారు చేశారు. అప్పటి నుంచి ఎగుమతులు నిలకడగా పెరుగుతూ రూ.10 వేల కోట్ల కు చేరాయి. దీంతో 2025 ఆర్థిక సంవత్సరంలోని మొదటి పది నెలల్లోనే రికార్డు స్థాయిలో ఒక ట్రిలియన్ విలువైన ఎగుమతులు జరిగాయి. ఉత్పత్తి – సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం తోనే మన దేశం నుంచి ఐఫోన్ల ఎగుమతులకు గణనీయమైన ప్రోత్సాహం లభించింది. ఆపిల్ కంపెనీ తన చైన్ ను చైనా నుంచి దూరంగా విస్తరణ చేసింది. ఫలితంగా మన దేశానికి ప్రాధాన్యం లభించింది. ఆ పథకం కారణంగానే ప్రపంచంలోని టెక్ దిగ్గజాలు చైనా నుంచి మన దేశానికి తరలివచ్చాయి. ఇక్కడి నుంచి ఎగుమతులు విపరీతంగా పెరగడానికి కారణమైంది. స్మార్ట్ ఫోన్ల ఎగుమతుల్లో మన దేశం 2015లో 167 ర్యాంకులో ఉండేది. ప్రస్తుతం ప్రపంచంలోనే రెండు అతి పెద్ద ఎగుమతిదారుగా మారింది.

## మారుతిలో నంబర్ 1 కారు ఇదే..



మీరు మారుతి సుజుకి కార్ల అభిమాని అయితే లేదా కొత్త కారు కొనాలని ప్లాన్ చేస్తుంటే ఈ కారును తీసుకోవచ్చు. నివేదికల ప్రకారం.. జనవరి 2025లో మారుతి సుజుకి మొత్తం 1,73,599 కార్లను విక్రయించింది. గత ఏడాది జనవరి 2024 కంటే ఇది 4 శాతం పెరుగుదల. అనేక ప్రసిద్ధ కార్ల అమ్మకాలు భారీగా పెరిగాయి. జనవరి 2025 అమ్మకాల నివేదిక, కస్టమర్లు ఏ కార్లను ఎక్కువగా ఇష్టపడ్డారో తెలుసుకుందాం.జనవరి 2025లో మారుతి కంపెనీ అత్యధికంగా అమ్ముడైన టాప్ 5 కార్లు: మారుతి సుజుకికి చెందిన వ్యాగన్ఆర్ 24,078 యూనిట్ల రికార్డు అమ్మకాలతో బెస్ట్ సెల్లింగ్ కార్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. ఇది సంవత్సరానికి ఒక శాతం పెరుగుదల. ఇది 36 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ కారు అద్భుతమైన మైలేజ్, %జచీ+% ఎంపిక కారణంగా గత జనవరిలో ఇది వినియోగదారుల మొదటి ఆప్షన్. 19,965 మంది కస్టమర్లు కొనుగోలు చేసిన బాలెనో రెండవ స్థానంలో ఉంది. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ విభాగంలో బాలెనో నంబర్ 1 స్థానంలో ఉంది.జనవరిలో మారుతి సుజుకి స్విఫ్ట్ 17,081 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 1.1% పెరుగుదల. 11 శాతం వృద్ధి నమోదైంది. స్పోర్టీ డిజైన్, అధిక పనితీరుతో ప్రజలు ఈ హ్యాచ్‌బ్యాక్‌ను ఇష్టపడుతున్నారు. మారుతి నాల్గవ బెస్ట్ సెల్లింగ్ కారు గ్రాండ్ విటారా. దీనిని గత నెలలో 15,748 మంది కస్టమర్లు కొనుగోలు చేశారు. సంవత్సరానికి 17 శాతం వృద్ధిని నమోదు చేశారు. 5వ స్థానంలో డిజైర్ సెడాన్ ఉంది. దీనిని 15,383 మంది వినియోగదారులు కొనుగోలు చేశారు.

## బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం అవుతాడా?

### వెన్ను గాయంతో బాధపడుతున్న బుమ్రా

టీమ్?ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరం అవుతాడని వార్తలు వస్తున్నాయి. ఇదే విషయంపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. జస్ప్రీత్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడకపోతే, టీమ్ ఇండియానే గ్రూప్ ఏలో అత్యంత బలహీనమైన పేస్ అటాక్?ను కలిగి ఉంటుందని అభిప్రాయపడ్డాడు. ఇటీవలి కాలంలో టీమ్ ఇండియా పేసర్లు ఎవరూ తమ అత్యుత్తమ ఫామ్? కనబరచలేదని తెలిపాడు. ఇది ఐసీసీ టోర్నమెంట్?లో జట్టును ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉందని పేర్కొన్నాడు. "గాయం నుంచి కోలుకున్న తర్వాత 50 ఓవర్ల ఫార్మాట్?లో మహ్మద్ షమీ ఇంకా అత్యుత్తమ పెర్ఫామెన్స్ చేయలేదు. రీఎంట్రీ తర్వాత షమీ టాప్ గేర్?ను అందుకోలేదు. అతని స్పీడ్ తగ్గింది. స్పీడ్ అనేది ఒక్కో బౌలర్?కు ఒక్కోలా పనిచేస్తుంది. భువనేశ్వర్ కుమార్ గంటకు 132 కి.మీ వేగంతో బౌలింగ్ చేస్తాడు. షమీ అదే వేగంతో వేస్తే కుదరదు. షమీ గంటకు 137-138 కి.మీ వేగంతో బౌలింగ్ చేస్తే మంచి ఫలితాలు వస్తాయి." అని ఆకాశ్ చోప్రా తెలిపాడు. టీమ్?ఇండియా యంగ్ బౌలర్ హర్షిత్ రాణా పరుగులు ఎక్కువగా సమర్పించుకుంటున్నాడని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. అతడిలో అనుభవలేమి స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నాడు. "కటక్ పిచ్ లో మంచి లెంగ్త్ లో బౌలింగ్ వేయాల్సింది. కానీ హర్షిత్ అలా చేయలేకపోయాడు. స్టంప్స్?కు దూరంగా బాల్స్ వేశాడు. దీంతో మూడు ఓవర్ల తర్వాత అతడి స్పెల్?ను కెప్టెన్ ఆపాడు. కానీ హర్షిత్ హిట్ ది డెక్ శైలితో పాత బంతితో బాగా బౌలింగ్ చేస్తాడు." అని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. కాగా, ఆసీస్ టూర్ చివరిలో వెన్నునొప్పితో ఇబ్బందిపడిన బుమ్రా అప్పట్నుంచి ఏ మ్యాచ్ ఆడలేదు. ఒకవేళ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో లేకపోతే ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్‌లో అరంగేట్రం చేసిన యువ పేసర్ హర్షిత్ రాణాను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని దేశాలు జట్లను ప్రకటించాయి. జట్టులో మార్పులు, చేర్పులకు మంగళవారంతో గడువు ముగియనుంది. వెన్నునొప్పి కారణంగా ఆటకు దూరంగా ఉన్న భారత స్టార్ పేసర్ బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీ బరిలో ఉంటాడా? లేదా అనే దానిపై బీసీసీఐ మంగళవారం నిర్ణయం తీసుకోనుంది.



# స్పోర్ట్స్

## సెంచరీతో చెలరేగిన రహానె

### 41వ సెంచరీ పూర్తి చేసిన రహానె



రంజీలో ముంబయి కెప్టెన్ అజింక్య రహానె అదరగొట్టాడు. తాజాగా 200వ మ్యాచ్ ఆడుతోన్న అతడు మరో అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. 12 ఫోర్ల సాయంతో 160 బంతుల్లో దీన్ని పూర్తి చేశాడు. దీంతో క్రికెట్ అభిమానులు అతడి ప్రదర్శన తీరుపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం హరియాణా – ముంబయి మధ్య రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ లోనే రహానె అద్భుత శతకంతో ఆకట్టుకున్నాడు. ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో అతడికిది 200వ మ్యాచ్. అలానే ఇది 41వ సెంచరీ కావడం విశేషం. ఈ శతకం బాదిన తర్వాత అతడు ఇంకొంత సేపులో క్రీజులో ఉండి 108 పరుగుల వద్ద ఔట్ అయ్యాడు. రహానె శతకం తోడవ్వడంతో.. తొలి ఇన్నింగ్స్ లో లభించిన 14 పరుగుల లీడ్ కలిపి హరియాణా ముందు 354 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది ముంబయి. సెకెండ్ ఇన్నింగ్స్‌లో 339 పరుగులకు ఆలౌట్ అయింది. రహానె.. సూర్యకుమార్ యాదవ్‌తో (70) కలిసి నాలుగో వికెట్‌కు 129 పరుగులు, శివమ్ దూబేతో (48) కలిసి ఐదో వికెట్‌కు 85 పరుగులు నమోదు చేశాడు. అంతకుముందు హరియాణా తొలి ఇన్నింగ్స్‌లో 301 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కెప్టెన్ అంకిత్ కుమార్ (136) సెంచరీతో మెరిశాడు. ముంబయి తొలి ఇన్నింగ్స్ లో 315 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ ఇన్నింగ్స్ లో రహానెతో పాటు చివర్లో వచ్చిన షమ్స్ ములానీ (91), తనుశ్ కోటియన్ (97) మంచిగా రాణించి తృటిలో సెంచరీ మిస్ చేసుకున్నారు.

## విరాట్ కోహ్లీ రికార్డును బద్దలు

### వన్డేల్లో 7000 పరుగులు చేసిన కేన్ విలియమ్సన్



ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు ముందు న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అద్భుతమైన ఫామ్ కనబరుస్తున్నాడు. ప్రస్తుతం పాకిస్తాన్‌లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్, పాక్ ట్రై సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో భాగంగా పాక్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో సత్తాచాటిన కేన్.. నిన్న (ఫిబ్రవరి 10) సౌతాఫ్రికాతో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 72 బాల్స్‌లో సెంచరీ సాధించాడు. ఆడుతుంది వన్డే మ్యాచ్ అయినప్పటికీ.. టీ20 రేంజ్‌లో బ్యాటింగ్ చేశాడు కేన్. దీంతో ఐదేళ్ల తర్వాత వన్డేలో కేన్ సెంచరీ సాధించడం విశేషం. మొత్తంగా ఈ ఇన్నింగ్స్‌లో 113 ఆడి.. 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 133 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతడితో పాటు డెవాన్ కాన్వే(97) కీలక ఇన్నింగ్స్ ఆడారు. దీంతో సౌతాఫ్రికా సెట్ చేసిన 305 పరుగుల లక్ష్యాన్ని కివీస్ కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 48.4 ఓవర్లలో ఛేదించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో డెబ్యూ ప్లేయర్ మాథ్యూ బ్రీట్జ్‌కే విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు.148 బంతుల్లో.. 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 150 పరుగులు చేశాడు. అతడితో పాటు వియాన్ ముల్డర్ (64), జాసన్ స్మిత్ (41) కూడా రాణించారు. కివీస్ బౌలర్లలో మాట్ హెన్రీ , ఓ రూర్కే తలా రెండు వికెట్లు పడగొట్టగా..బ్రాస్‌వెల్ ఓ వికెట్ సాధించాడు. ఇక ఈ మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్ ఆడిన విలియమ్సన్ ఓ అరుదైన రికార్డును తన సొంతం చేసుకున్నాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 7000 పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా విలియమ్సన్ రికార్డు సృష్టించాడు. 159 ఇన్నింగ్స్‌లలో కేన్ ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటివరకు ఈ రి?కార్డు విరాట్ కోహ్లి(161 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉండేది. తాజా ఈ మ్యాచ్‌తో కోహ్లి రికార్డును విలియమ్సన్ బ్రేక్ చేశాడు. అయితే కివీస్ తరపున ఈ ఫీట్ సాధించిన తొలి క్రికెటర్ మాత్రం కేన్ మామనే కావడం విశేషం.



# సూర్యతో నటించడం గర్వంగా ఉంది

## – పూజా హెగ్డె

హీరో సూర్య నటించే 69వ చిత్రంలో తాను కూడా భాగస్వామి కావడం గర్వంగా ఉందని ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అన్నారు. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న 'రెట్రో' మూవీ చిత్రీకరణ పూర్తి చేసి మే ఒకటో తేదీన రిలీజ్ చేయనున్నారు. ఇందులో తనకు దక్కిన అవకాశంపై పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ఇప్పటివరకు నేను నటించిన చిత్రాలన్నీ నన్ను గర్వపడేలా చేశాయి. కానీ, 'రెట్రో' మాత్రం నేను గర్వించే చిత్రంగా ఉంటుంది. ఇందులోని ప్రతి సన్నివేశం నాకు చాలా ఇష్టం. షూటింగు సమయంలో పొందిన అనుభూతి ఎన్నటికీ మరిచిపోలేనిది. సినిమా ఇంకా చూడకుండానే గట్టి నమ్మకంతో చెబుతున్నాను. ప్రస్తుతం 'రెట్రో' మూవీ ఎడిటింగ్ జరుగతోంది. త్వరలోనే మేకర్స్ ఆడియో, ట్రైలర్ రిలీజ్ తేదీలు వెల్లడిస్తారు' అని వివరించారు. ప్రస్తుతం తమిళంలో విజయ్ తో 'జన నాయగన్', 'కాంచన 4' చిత్రాలతో బిజీ గా ఉన్నారు.



# పిచ్చెకించిన ఎన్టీఆర్

## వీడీకి వాయిస్ ఓవర్‌తో ప్రాణం

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది విజయ్‌కు 12వ చిత్రం. వీడీ12 అనే వర్కింగ్ టైటిల్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ రివీల్ చేసేందుకు మేకర్స్ డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. చిత్ర నిర్మాణ సంస్థతో పాటు, హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా టైటిల్, టీజర్‌ను విడుదల చేసే సమాచారాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఫిబ్రవరి 12వ తేదీన ఈ చిత్ర టైటిల్, టీజర్ విడుదల కానుంది. అయితే ఈ టీజర్‌కు తమిళ్‌లో సూర్య, హిందీలో రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందిస్తుండగా.. తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అందిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం నాడే ఈ వాయిస్ ఓవర్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే హీరో విజయ్ దేవకొండ 'ఎక్స్' వేదిక ద్వారా ఆసక్తికరమైన పోస్టు షేర్ చేశాడు. "నిన్న చాలాసేపు ఎన్టీఆర్ అన్నతోనే ఉన్నా. వ్యక్తిగత జీవితం, సినిమా తదితర అంశాల గురించి మాట్లాడుకున్నాం. నా టీజర్ కు వాయిస్ ఇచ్చి ప్రాణం పోశాడు. టీజర్ బయటకు ఎప్పుడొస్తుందా అని నేను ఉత్కంఠతో ఎదురుచూస్తున్న. తారక్ అన్న మ్యాడ్‌నెస్‌ని మా ప్రపంచానికి అందించినందుకు థ్యాంక్స్."అంటూ రాసుకొచ్చాడు. దీంతో దేవరకొండ అభిమానులతో పాటు తారక్ అభిమానులు కూడా మురిసిపోతూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సినిమాలో విజయ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని ఇటీవల నిర్మాత ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

# ఆ హీరో కోసం భారీ సినిమాను రిజక్ట్ చేసిన అనన్యపాండే

బాలీవుడ్ బ్యూటీ " అనన్య పాండే " గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ.. 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ 2' ఫిల్మ్‌తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈమె.. తెలుగులో కూడా ఒక సినిమాలో నటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయినప్పటికీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దాంతో తెలుగులో మళ్లీ మరో సినిమాకు ఓకే చెప్పలేదు. రీసెంట్ గానే లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని చుంకీ పాండే చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో అనన్య పాండేకి సంబంధించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు హీరోయిన్స్. ఇక పలువురు హీరోయిన్లు అయితే కొంతమంది స్టార్ హీరోలు, దర్శకుల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు. కానీ కొన్ని సార్లు డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. ఇప్పుడు అనన్య పాండే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో మంచి పేరుంది. ఇంతియాజ్ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఆమె బిజీగా ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట.



# విజయ్‌తో మరోసారి నటించనున్న శృతిహాసన్

అగ్రహీరో విజయ్ నటిస్తున్న 69వ చిత్రంలో హీరోయిన్ శృతిహాసన్ ఓ ముఖ్య పాత్ర పోషించనున్నట్టు ప్రచారం జరుగుతుంది. గతంలో విజయ్ సరసన 'పులి' సినిమాలో శృతి హీరోయిన్‌గా నటించారు. సుదీర్ఘకాలం తర్వాత వీరిద్దరూ మళ్ళీ కలిసి నటించబోతున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' సినిమాలో శృతి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ థాయ్‌లాండ్‌లో జరుగుతుంది. రజనీకాంత్, శృతిహాసన్ ఇటీవలే థాయ్ నుంచి చెన్నై తిరిగి వచ్చారు. అదే సమయంలో విజయ్ 69వ చిత్రం 'జన నాయగన్' షూటింగ్ నగర శివారు ప్రాంతమైన పనైయూరులో జరుగుతుంది. ఈ షూటింగ్‌లో శృతిహాసన్ పాల్గొన్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. హెచ్.వినోద్ దర్శకత్వం వహించే ఈ చిత్రంలో బాబీ డియోల్, మమితా బైజు, గౌతం వాసుదేవ మేనన్, ప్రకాష్ రాజ్, వరలక్ష్మి, డీజే అరుణాచలం తదితరులు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్ పతాకంపై రూపొందే ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన హీరో విజయ్ నటించే చివరి చిత్రం ఇదేనంటూ ప్రచారం సాగుతున్న విషయం తెల్సిందే.



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492